




# ప్రజాజ్యోతి

ఖమ్మం

గురువారం 21-3-2024 పేజీలు : 6


## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన కు చర్యలు

# చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 ప్రజాజ్యోతి**
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ రఘునాధపాలెం మండలం జగ్యాతండా, చెరువుకొమ్ము తండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, అందులోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో తహసీల్దార్ విల్సన్, ఎంపిడిఓ అశోక్ కుమార్, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎంఇఓ శ్రీనివాస్, ఎఇ విశ్వనాధ్, ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

## న్యాయబద్ధమైన ఎన్నికల నిర్వహణకు

# తమవంతు సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 ప్రజాజ్యోతి**
జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు పెద్ద మొత్తంలో లావాదేవీలు, బల్క్ లావాదేవీలు, ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో డిజిటల్ లావాదేవీల రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. డబ్బు రవాణా విషయమై అన్ని బ్యాంకుల బ్రాంచీలు క్యూఆర్ కోడ్ జనరేట్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. బ్యాంకుల్లో పొలిటికల్ మెసేజ్ లు, రాజకీయ నాయకుల ఫోటోలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. పెట్రోల్ పంప్, గోల్డ్ జ్యూవెల్లరీ యజమానులు రోజువారి నగదు లావాదేవీలు, ఎంత నగదు, ఎవరి ద్వారా వెళుతుందో వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ. 1,69,904 విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు, 21 బెల్ట్ షాపులను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంకర్లు, ఐటి అధికారులు, జిఎస్టీ అధికారులు, పెట్రోల్ పంప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నా వారి శుభకార్యాల్లో పాల్గొన్న

## ప్రముఖ వ్యాపరవేత్తలు,నాయకులు

**బోనకల్, మార్చి 20, ప్రజాజ్యోతి:**
ప్రముఖ వ్యాపారవేత్త చెన్నా సుధీర్ కుమార్-ఝాన్సీల కుమారుడు క్రిష్ణ సాకేత్ కటకం లక్ష్మీ నరసయ్య, సుభాషినిల కూతురు నిశ్చయ తాంబూల వేడుకల్లో మండల రైతు సంఘం కమిటీ సభ్యులు జోనేబోయిన గురవయ్య, చేన్నా లక్ష్మీ నరసింహారావు, చేన్నా సంపత్ కుమార్, కోరమాండల్ కంపెనీ లిమటెడ్ ఫణి కుమార్,అనిల్ రెడ్డీ,దీపక్ ఫర్టిలైజర్స్ నాగరాజు, కటకం ఉమామహేశ్వరరావు,గుండా పుల్లారావు,గుండా నరేష్, షేక్ నజీర్,వల్లాపురి దుర్గాప్రసాద్,గద్దె యలమంద, స్వాల్ సురేష్ ప్రముఖ వ్యాపరవేత్తలు, ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సేల్స్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ ప్రజా సంఘాల నాయకులు ప్రముఖ అభిమానులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

# పదవులు ముఖ్యం కాదు ప్రజా శ్రేయస్సు ముఖ్యం

### ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి, మార్చి 20:(ప్రజాజ్యోతి)**
సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ నుండి కొత్తగూడెం బొగ్గు తరలించడానికి ఏర్పాటు చేసిన సైలోబంకర్ నుండి వెలువడే బొగ్గు దుమారంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనిని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సందర్శించారు. కాలనీలో విష జ్వరాలు కీళ్ల నొప్పులు ముఖంపై నల్లటి మచ్చలతో అంతు చిక్కని రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించి కాలనీవాసులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కాలుష్యానికి కారణమైన శైలో బంకర్ ను అంబేద్కర్ నగర్ కాలనీకి అతి సమీపాన నిర్మించిన సింగరేణి యాజమాన్యం మెడలు వంచి కాలుష్యం బారి నుండి కాలనీ వాసులను కాపాడే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఎన్ని కోట్లు హెచ్చించిన మనిషి ప్రాణం కొనలేమని మాకు పదవిని కన్నా ప్రజల శ్రేయస్సు ముఖ్యమని సింగరేణి యాజమాన్యంతో చర్చించి అంబేద్కర్ నగర్ కాలనీవాసులను కాలుష్యం బారి నుంచి రక్షిస్తామని మట్టా దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో చలగళ్ల నరసింహారావు , ఉడతనేని అప్పారావు, నరుకుళ్ల అప్పారావు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనంజయ్, ఎంపీటీసీ సునీత రాజు, కదారి మదీనా, మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

**మార్చి 23న భగత్ సింగ్ 93వ వర్ధంతి సభలను ఘనంగా జరుపుకుందాం ఎన్ వి రాకేష్ పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



**తిరుమలాయపాలెం, మార్చి 20, ప్రజాజ్యోతి :**
23 ఏళ్ళ వయసులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ల 93 వ వర్ధంతి సందర్భంగా విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా జరపాలని పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం కామ్రేడ్ రాయల వెంకట నారాయణ భవనంలో జరిగిన పి డి ఎస్ యు, పి వై ఎల్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.... దేశంలో, రాష్ట్రములో ఉపాధి లేక యువత నిరుద్యోగం తో అల్లాడిపోతుంటే ఉపాధి అవకాశాలు కలిపించకుండా, ప్రభుత్వ సంస్థలు అన్ని అమ్ముకుంటు నిరుద్యోగులను రోడ్డు మీదకు లాగి దేశభక్తి ముసుగు, ఉగ్రవాదం బూచి అనే ట్యాగ్ లు మేడలో వేసి విద్వేషాలు రెచ్చగొడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.గడిచిన పదేళ్ల కాలం లో దేశం అభివృద్ధి చేయకపోగా ఒక వైపు రైతాంగంపై నల్ల చట్టాలు చేసి, బడా పారిశ్రామిక, కార్పొరేట్, పెట్టుబడి దారులకు దేశాన్ని అమ్ముతు ప్రజనాడిని దారి మళ్లించేందుకు మత విద్వేషలు రెచ్చగొట్టే సిఏఏ , ఎన్ ఆర్ సి చట్టాలను తీసుకొస్తున్నారు వీటికి వ్యతిరేకం గా, నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దుకై , పౌరసత్వ సవరణ బిల్లుకు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కై హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా గ్రామ గ్రామాన వాడవాడనా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కుసుమోహన్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి మామిడాల వెంకటేష్, డివిజన్ నాయకులు పరిక పల్లి మధు, తోకల సంపత్, మాలాది ఉపేందర్ రావు, గుడిచుట్టు రాజేష్, పి డి ఎస్ యు, పి వై ఎల్ నాయకులు రేపాకుల శ్రీకాంత్, ధనియాకుల కార్తీక్, గుర్రం శేఖర్, తాళ్లపల్లి నర్సయ్య, గోకినపల్లి బోస్, పరికపల్లి సురేష్, దొంతగాని మహేష్, రామిండ్ల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకురాలు దొండేటి అనసూయమ్మకు ఘననివాళి



**తిరుమలాయపాలెం, మార్చి 20, ప్రజాజ్యోతి :**
సిపిఎం సీనియర్ నాయకురాలు యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు దొండేటి రామచంద్రయ్య సతీమణి దొండేటి అనసూయమ్మ 90 సంవత్సరాలు వృద్ధాప్యంతో బుధవారం మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్, సిపిఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, బండి రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు రాయల చంద్రశేఖర్, కమ్మ కోమటి నాగేశ్వరరావు, అనసూయమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు దొండేటి రామచంద్రయ్య సతీమణి సిపిఎం నాయకురాలు దొండేటి అనసూయమ్మ సంతాప సభ జరిగింది ఈ సభ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగింది ఈ సంతాప సభలో ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ దొండేటి రామచంద్రయ్య, అనసూయమ్మ తన పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు వామపక్ష ఉద్యమాలకు పుట్టినిల్లుగా ఉంటూ ఆర్గనైజర్లను నాయకులను ఎంతోమందిని తయారు చేశారని వారి కుటుంబం వామపక్ష ఉద్యమానికి అండగా నిలిచారని ఎంతోమంది నాయకులని తయారు చేసినటువంటి దొండేటి అనసూయమ్మ మృతి చెందటం బాధాకరమని ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కమిటీ తరపున నివాళు లర్పిస్తున్నామని ఆయన అన్నారు సిపిఎం పార్టీకి అనేక సందర్భాల్లో ఆర్థికంగా అన్ని రకాలుగా ఆదుకొని ఉద్యమానికి సహకరించారని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, బుగ్గవీటి సరళ, బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను తుళ్లూరు నాగేశ్వరరావు, దొండేటి ఆనందరావు, పప్పుల ప్రసాద్, పద్మనాభల సుధాకర్, పప్పుల ఉపేందర్, నాగటి సురేష్, దొండేటి నిర్మల్ రావు, గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు, యుటిఎఫ్ నాయకులు దొండేటి శ్రీనివాసరావు, దొండేటి సుగుణమ్మ, ప్రముఖ న్యాయవాది కల్లూరి శరత్ రెడ్డి, బత్తుల లెనిన్, అబ్దుల్ మియా తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు సంత వేలం రూ.37.60 లక్షలు

**- కాంట్రాక్టర్ల మధ్య హెూరాహెూరీగా పోటీ - సంతను కైవసం చేసుకున్న బజ్జూరి ఉపేందర్ రెడ్డి**

**కూసుమంచి మార్చి20 ప్రజాజ్యోతి**
కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో పశువులు, కూరగాయలు సంత బహిరంగ వేలం రికార్డు స్థాయి పలికింది. గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక ఎంపీటీసీ శీలం నాగమణి, ఎంపీ ఓ రామచంద్రరావు అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరానికి బహిరంగ వేలం నిర్వహించగా కొత్తూరు గ్రామానికి చెందిన బజ్జూరు ఉపేందర్ రెడ్డి అనే కాంట్రాక్టర్ పోటాపోటీగా వేలం పాడారు. ప్రభుత్వ మద్దతు ధర రూ 62.47 వేలు కాగా బజ్జూరి ఉపేందర్ రెడ్డి రూ. 37,60 లక్షల వేలం పాడి సంత కౌలును కైవసం చేసుకున్నాడు. ఇది ప్రభుత్వ మద్దతు ధరకంటే రూ. 24 లక్షల 87 వేలు తక్కువ. ఈ నెల 14న బహిరంగ వేలం నిర్వహించగా 16మంది కాంట్రాక్టర్లు మాత్రమే వేలానికి హాజరయ్యారు. బజ్జూరి ఉపేందర్ రెడ్డి అనే కాంట్రాక్టర్ రూ. 37 లక్షల 60 వేలకు వేలం పాడాడు. వేలం ప్రభుత్వ మద్దతు ధరకంటే తక్కువ పలకడంతో అధికారులు వేలాన్ని రద్దు చేశారు. ఎలక్షన్ కోడ్ ఉండటం వల్ల తిరిగి వేలంపాట నిర్వహించలేదు. 14వ తారీఖున నిర్వహించిన వేలంపాటలో పాల్గొన్న కాంట్రాక్టర్ బజ్జూరి ఉపేందర్ రెడ్డి రూ. 37 లక్షల 60 వేలకు పాడగా సంత వేలం అతనికి దక్కింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ, ఎస్సై, ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ రామచంద్ర రావు, స్థానిక ఎంపీటీసీ శీలం నాగమణి, పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై పెట్టిన కేసు కొట్టివేత

**ఖమ్మం లీగల్ మార్చి 20 ప్రజాజ్యోతి**
ఖమ్మం పట్టణం నకు చెందిన సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ తో పాటు మరో ముగ్గురు పై నమోదు అయిన కేసులో సరైన సాక్షలు లేనందున నిర్ధోషులు గా విడుదల చేస్తూ ఖమ్మం మూడవ అదనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వినుకొండ మాధవి బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మాటేటి కిరణ్ కుమార్ 2021 మార్చి 14వతేదీన ఖమ్మం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లో జర్నలిస్టులపై పిర్యాదు చేయగా ,జర్నలిస్టులపై సెక్షన్ 120(బి)505(1)(బి)(సి)(2) ఐపిసి ప్రకారం కేసులు నమోదు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి పైవిధంగా తీర్పు చెప్పారు.

## ఎంపీ వద్దిరాజుకు రాజ్యసభ ఛైర్మన్ శుభాకాంక్షలు

**ఖమ్మం మార్చి 20 ప్రజాజ్యోతి**



రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శాసనసభ్యులు మీ సేవల పట్ల మరింత నమ్మకం కలిగి, విశ్వాసం వ్యక్తం చేస్తూ రాజ్యసభకు తిరిగి ఎన్నుకున్నారని తన సందేశంలో ఛైర్మన్ పేర్కొన్నారు.రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత ఎంపీ రవిచంద్ర ఛైర్మన్ ధనఖర్ ను బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రవిచంద్రతో ఛైర్మన్ మాట్లాడుతూ "ఈ ప్రజాస్వామ్య దేవాలయం(పార్లమెంట్)లో అర్థవంతమైన,ఆరోగ్యకరమైన చర్చలు జరిపేందుకు నీ అనుభవం చాలా అవసరం"అని పేర్కొన్నారు."నీ సమయస్ఫూర్తి,విషయ పరిజ్ఞానం,సమర్థత, వ్యక్తీకరణ పార్లమెంట్ ఔన్నత్యాన్ని మరింత పెంచగలవు"అంటూ నీతో కలిసి పని చేయడానికి తాను ఎదురుచూస్తున్నానని వద్దిరాజుతో ఛైర్మన్ ధనఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తనకు శుభాకాంక్షలు తెలిపిన ఛైర్మన్ జగదీప్ ధనఖర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.

## చెక్పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## కమిషనర్ ఆదర్శ్ సురభి

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 20 ప్రజాజ్యోతి**



చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ అన్నరు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక %చీ=% సర్కిల్ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన %బూూ% చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన తుపాకుల

**ముదిగొండ మార్చి 20(ప్రజాజ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో ముదిగొండ సొసైటీ ఛైర్మన్ తుపాకుల యలగొండస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఖమ్మం డిసిసిబి ఛైర్మన్ పదవి బిసికి కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డిని తుపాకుల యలగొండస్వామి కోరారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుకాచౌదరి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయల నాగేశ్వరరావును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కూసుమంచి మార్చి 20 ప్రజాజ్యోతి**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయలనాగేశ్వరరావు ను బుధవారం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కలీం, ఎస్.కె నాగుల్ మీరా ,ఎస్.కె. సోం దు మియా , ఎం.డి. మజీద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం పూల బొకేతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిబ్బతతో ప్రజాసేవకు అంకితమైన అహర్నిశలు కృషి చేస్తున్న రాయల నాగేశ్వరరావుకు ఈ పదవి దక్కటం హర్షనీయమని అన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం నియామకం హర్షనీయం

**కూసుమంచి మార్చి20 ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరి గారి ప్రీతం ప్రభుత్వం నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తీసుకున్న దళిత వ్యతిరేక విధానాలపై పోరాటం చేసిన ప్రీతంకు ఎస్సీ కార్పొరేషన్ లో అవకాశం కల్పించి సరియైన నిర్ణయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా దళితులు జరుగుతున్న అన్యాలను ప్రశ్నిస్తూ తెలంగాణ పర్యటించి కాంగ్రెస్ పార్టీ వైపు దళితులను సంఘటిత చేయడంలో కృషి మరువలేనిది శ్రీనివాసరావు అని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ నియమితులైన ప్రీతంకు శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి బాధ్యత చేపట్టిన తర్వాత ప్రభుత్వం పదవులు మాదిగల సముచితమైన స్థానం కల్పించారు. ఎస్సీ కార్పొరేషన్ దళితులు ఆర్థిక అభివృద్ధి చేసిన కృషి చేయాలని కోరారు. ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మండల ఎస్సీ సెల్ అధ్యక్షు లు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ, కాపా సుధాకర్

**తల్లాడ, మార్చి 20 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తులూరి రమేష్ కుమార్తె లక్ష్మీ దీపిక, రాజేష్ ఎంగేజ్మెంట్ కార్యక్రమం బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, పఠాన్ నిజాం, రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, ముద్దా రోశయ్య గారు, షేక్ బాబు, దానేలు పాల్గొన్నారు.




# ఖురాన్‌తోనే మానసిక ప్రశాంతత

**- ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్**

**ఖమ్మం, మార్చి, 20 ప్రజాజ్యోతి**



పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదవడం.. నేర్వడం.. ఆచరించడం.. ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలుపెడతాడో.. అప్పుడు సమాజంలో ఏ సమస్యలు తలెత్తబోవని, తద్వారా అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తరావీహ్ నమాజ్ ద్వారా తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన ఖత్మే ఖురాన్ వేడుకలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలు ఖురాన్ ను ప్రేమించడం.. గౌరవించడం గురించి నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని గుర్తు చేశారు. మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమని ఆయన అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ అల్లా పై విశ్వాసం తో జీవించడం నేర్చుకోవాలన్నారు. ఇస్లాం ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు.. మరో పది మందికి చేరవేయాలని సూచించారు. తమ పక్కన ఉండే పొరుగువారి ఆకలి ని తీర్చమనే గొప్ప మానవతను చాటి చెప్పిందే ఇస్లాం అన్నారు. అందుకే ఇస్లాం ను ఇతరులు చూసి నేర్చుకునే విధంగా ముస్లింలు ఆచరణ ఉండాలని హితవు పలికారు. అంతకు ముందు జరిగిన ఇఫ్తార్ విందు కు నగర నలుమూలల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# తల్లాడ ఎస్బిఐ ద్వారా జీరో అకౌంట్ సౌకర్యం

**తల్లాడ సీఎస్పీ నిర్వాహకురాలు నిర్మల**

**తల్లాడ, మార్చ్ 20 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలో పదేళ్ల దాటిన చిన్నారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచితంగా జీరో అకౌంట్ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకురాలు సంఘసాని నిర్మల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ అకౌంట్ కోసం పిల్లల ఆధార్ కార్డు, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని సూచించారు. 18 ఏళ్ల పైబడిన వారికి కూడా జీరో అకౌంట్ ఇస్తున్నామని, వారు కూడా ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తెచ్చుకోవాలని వివరించారు. వీటితోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లు చేస్తున్నామని తెలిపారు. సురక్ష బీమాకు 20 రూపాయలు, జీవనజ్యోతికి 436 రూపాయలు చెల్లిస్తే వారికి రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి 1000 కట్టుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే మరో 20 లక్షలు వచ్చే అవకాశం ఉందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కానిస్టేబుల్ బాలరాజు అనారోగ్య కారణంగా మృతి

**పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పోలీసులు**

**తిరుమలాయపాలెం, మార్చి 20, ప్రజాజ్యోతి :**



2013 బ్యాచ్ కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఇస్లావత్ బాలరాజు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో హైదరాబాదు ఏఐజి హాస్పిటల్ కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. మృతదేహాన్ని మృతుని స్వగ్రామం తిరుమలా యపాలెం మండలం ఇస్లావత్ తండా కు తరలించారు. పోలీస్ అధికారులు, ఆర్ ఐ కామరాజు, శ్రీశైలం, తిరుమలాయపాలెం ఎస్సై శ్రీధర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది నివాళి అర్పించినారు తోటి సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, మోహన్ రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చారు, శాఖపరంగా అందవలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విజయవంతమైన ఫిజియోథెరపీ క్యాంప్

**చింతకాని మార్చి 20 ప్రజాజ్యోతి:**



ఈరోజు చింతకానిమండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల (0–18) 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టుకతో శరీర వైకల్యం గల చిన్నారులకు, పాక్షిక పక్షవాత సమస్య వలన కూర్చోవడంలోను, నడవడంలోనూ నిలబడడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయ లేకపోవడం వల్ల, తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు, మండల విద్యాశాఖ అధికారి శ్రీ గౌరవ మోదుగు శాంసన్ గారి పర్యవేక్షణలో ఉచితంగా, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో ఈరోజు లచ్చ గూడెం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణం లోని దివ్యాంగ బాలబాలికలభవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జీ .వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు, కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి, భూక్యాదస్లి , కేర్ గివర్, ఏ, లలిత కుమారి, అంగన్వాడి ఆయా లచ్చమ్మ పాల్గొన్నారు, ముగ్గురు చిన్నారులను సికింద్రాబాద్ జాతీయ మానసిక వికలాంగుల సంస్థకు పంపించడం జరిగింది. చిన్నారి దివ్యాంగ బాల బాలికలకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాల గురించి మరింత సమాచారం కొరకు ఈ క్రింది వారిని సంప్రదించగలరు కేవస్ కృష్ణారావు:- 6302504078, బీ.దస్లి:-9701611706%ం% డాక్టర్ జీ వసంత:-9618608929

# స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

- వ్యకా.స జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు
- ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం అభినందనీయం-బి.వి.కే జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు
- డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కి సహకరిస్తూ రక్తదానం చేసిన వారందరికీ ధన్యవాదాలు
- డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్
- భగత్ సింగ్ ,రాజ్గురు, సుకదేవుల 93వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ కార్యక్రమంలో వక్తలు



**ఖమ్మం, మార్చి 20 ప్రజాజ్యోతి**
స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో ఆపద , విపత్తు సమయాల్లో ప్రజలు ఆదుకోవడంలో కూడా యువత ముందుండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పున్న వెంకటేశ్వరరావు యువతకు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజగోరు సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా ఉచిత బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా భగత్ సింగ్ ,రాజ్ గురు సుఖదేవుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య ఉపేందర్ నాయక్ అధ్యక్షుడు జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువకులు ముఖ్యంగా టెర్రరిజం వైపు కొట్టుకుపోతున్నారని, అన్ని అంశాలను డబ్బు చుట్టూ తిప్పుతూ డబ్బులు సంపాదించడమే జీవిత లక్ష్యంగా పని చేస్తున్నారని, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పక్క వారిని పట్టించుకోవడమే మర్చిపోతున్నారని , అందుకే యువత స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందున్ననలని ఆయనే సందర్భంగా పిలుపునిచ్చారు. ఆరోజు భగత్ సింగ్ కూడా సామ్రాజ్యవాదులు వ్యతిరేకంగా పోరాటంలో యువతలందరినీ కలుపుకొని వచ్చి తెల్లదొరలను తరిమికొట్టే దానికి ఆయన జీవితాన్ని త్యాగం చేశాడని ఆయన కోరుకున్న నిజమైన సమాజం రావాలంటే యువత పరుల కోసం పనిచేయాలని స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బివికే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత పేదవాడు పడుతుండే వాళ్ళందరి సక్రమమైన మార్గంలో పెట్టడానికి, సమాజం కోసం పని చేయడానికి పురుగులు పేందుకు డివైఎఫ్ఐ ప్రయత్నం చేస్తుందని శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యంగా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న రక్తదానం అందరి దృష్టిని ఆకర్షిస్తుందని డివైఎఫ్ఐ చేస్తున్న ప్రయత్నం మంచిదని దీన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆయన సందర్భంగా కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా ఉండడం, వివిధ సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం డివైఎఫ్ఐ చేస్తున్న మంచి పనులను సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న భగత్ సింగ్ నేటి వరకు 2934 మందికి రక్తదానం చేసినట్టు ఆయన తెలియజేశారు. డివైఎఫ్ లో అడిగిన వెంటనే రక్తనాళం చేసిన అందరికీ అని సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మందికి సాయం చేసేందుకు ఈ భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ఈ ఉచిత బ్లడ్ టెస్టింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి తెలియజేశారు. ఈ టెస్టింగ్ ద్వారా గ్రూపు తీసుకొని అవసరమైనప్పుడు వారికి ఫోన్ చేసి రక్తం అందిస్తామని ఆయన సందర్భంగా తెలియజేశారు. నెటి యువత భగత్ సింగ్ , రాజ్ గురు,సుఖదేవుల మార్గంలో నడవాలని అనే సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి శివం నారాయణ, ఎన్నారై అసోసియేషన్ జిల్లా కార్యదర్శి స్వరూప రాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పొనుగుల సుధాకర్, డివైఎఫ్ఐ నాయకులు జక్కంపూడి కృష్ణ, తోటనరేష్ రెడ్డి, పోలేపల్లి శరణ్య, బడా శభాష్ రెడ్డి, హుస్సేన్ రావు, సునీల్, సాయి, జేమ్స్, గుమ్మడి బిక్షం,దుర్గాప్రసాద్ వెంకన్న రవితేజ వీరభద్రం నరేష్ రెడ్డి ,సుధాకర్, శ్రీహరి ,విజయ్ ,కృష్ణ, శ్రీకాంత్, ప్రేమ్ నవీన్, గోపాలకృష్ణ ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జావిద్‌కు సముచిత స్థానం కల్పించాలి

రఘునాథ పాలెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కి కాంగ్రెస్ పార్టీ లో సముచిత స్థానం కల్పించాలి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం అర్బన్ మార్చి 20 ప్రజా జ్యోతి**
ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి రఘునాథ పాలెం మండలంలో ప్రతి గ్రామం తిరిగి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు చేపించారు, అదే విధంగా రైతు రచ్చబండ, రైతు డిక్లరేషన్, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కు సంఘీభవంగా రఘునాథ పాలెం మండలం మొత్తం పాదయాత్ర చేపట్టారు అని తెలిపారు అదే విధంగా మండలం నుంచి హైదరాబాద్ కు అనేక సందర్భంలో బస్సులను ఏర్పాటు చేసి వారిని వరంగల్ రైతు రచ్చబండ కార్యక్రమానికి తరలించారు అని ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కీలక పాత్ర పోషించారు అని ఇటీవల ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ పదవీలలో స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు ఈ కార్యక్రమంలో రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కొంటెముక్కుల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మారం కరుణాకర్ రెడ్డి, రఘునాథ పాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెంటాల ప్రసాద్, రామ్మూర్తి, బొడ తావుర్య నాయక్, షేక్ సిద్దయ్య, జోనాబోయిన పాపయ్య, చలమల రామారావు, ఘని పాషా,బన్సీలాల్, శ్యంలాల్, బోడా రవి, హరి సింగ్, అంగోత్ వెంకన్న, కృష్ణ ప్రసాద్, నవీన్, వెంకటనరసయ్య, కృష్ణ, తది తరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసపుకార్లు

- సోషల్ మీడియాలో చక్కర్లు - చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు



**కారేపల్లి, మార్చి20, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని విశాల పరపతి సహకార సంఘం సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం మని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం మండలంలో చర్చానియాంశమైంది. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు స్పందించి ఆయన మాట్లాడుతూ13 మంది సొసైటీ డైరెక్టర్లలో ఓ ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే అవిశ్వాస తీర్మానం అని పుకార్లు పుట్టించడం సరైంది కాదన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సొసైటీలో సేవలందిస్తున్న తనపై కొంతమంది కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని11మంది డైరెక్టర్లలో ఎవరు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా లేరన్నారు.పుకార్లు పుట్టించిన వారికి గుణపాఠం తప్పదు అన్నారు. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ అనుచరుడిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అండగా ఉందని మండలంలో ఎవరు కూడా ఇలాంటి చెడు ప్రచారాలు నమ్మవద్దని చైర్మన్ దుగ్గినేని పేర్కొన్నారు.

రాయల నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలియజేసిన

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం మార్చి 20 ప్రజాజ్యోతి**
ఈరోజు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమి తులైన రాయల నాగేశ్వ రరావుని సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో DCCB చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, పాలకుర్తి నాగేశ్వరరావు,మారం కరుణాకర్ రెడ్డి, సామినేని సురేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ జంతువును వేటాడిన వ్యక్తిపై కేసు నమోదు

ఫారెస్ట్ రేంజర్ సిద్దార్థ రెడ్డి

**కారేపల్లి,మార్చి 20, ప్రజాజ్యోతి :**



వేటగాళ్లు పన్నిన ఉచ్చులకు అడవి జంతువు బలైన సంఘటన సింగరేణి మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఫారెస్ట్ రేంజర్ సిద్దార్థ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి మండలం చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో వేటగాళ్ల ఉచ్చులకు అడవి జంతువు బలైన సమాచారం మేరకు విచారణ చేపట్టగా,జైత్రం తండా సమీపంలో పడిగ అంజి వద్ద సుమారు రెండు కేజీల మాంసం దొరికినట్లు తెలిపారు. ఈ అడవి జంతువు కొండగొర్రె రకానికి సంబంధించినదని,సంబంధిత వ్యక్తిని విచారించగా అతనితోపాటు ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. పడిగ అంజి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని అన్నారు.మిగతా ముగ్గురి పైన కూడా దర్యాప్తు చేస్తున్నామని,విచారించిన పిమ్మట వారి పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ దర్యాప్తులో ఎఫ్ఎస్ఓ చీమలపాడు, ఎఫ్బిఓ చీమలపాడు,ఎఫ్బిఓ రేలకాయలపల్లి, తదితరులున్నారు.

## రవికుమార్ కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, మార్చి 20, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన తేజావత్ రవికుమార్(35) వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందారు. స్వర్గీయ రవికుమార్ కుటుంబ సభ్యులకు వారి దశదిన కర్మకు బుధవారం తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్,మాజీ జర్నలిస్టు బోడ అశోక్ లు 50 కేజీల బియ్యం వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ధారవత్ బద్యా నాయక్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, నాయకులు రాందాస్, మోహన్ సింగ్, అజ్మీర సంపత్ నాయక్, వినాయక్, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హారు, భూక్య రాంకిషోర్ నాయక్, మినా, వీరన్న, లాల్ సింగ్, దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం మార్చి 20 ప్రజా జ్యోతి. బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతాండ, మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్ ను తనిఖీ చేసి, సామాగ్రి నిలువను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుండి ఇస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్ల బరువు ను తూకం వేయించారు. అగ్రిమెంట్ ప్రకారం గ్రుడ్ల బరువు వుండేలా చూడాలన్నారు. అనంతరం పొన్నెకల్ వద్ద పురోగతిలో ఉన్న ఖమ్మం సూర్యాపేట హైవే రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాల పనులు పూర్తయినట్లు ఒకవైపు రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు, నెలాఖరుకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రేడియం స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ యువరాజ్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, నేషనల్ హైవే ఇఇ యుగంధర్ రావు, అధికారులు తదితరులు ఉన్నారు.

### లోక్సభ ఎన్నికల లో భాగంగా స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిను కమిషనర్ ఆదర్శ్ సురభి



**ఖమ్మం మార్చి 20 ప్రజాజ్యోతి**
పార్లమెంట్ ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్ కోసం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజ్ ని కమిషనర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. అక్కడ పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించినటువంటి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ కమిషనర్ ఇన్ రూమ్ ఏర్పాట్ల గురించి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏ ప్రదేశంలో పెడితే బాగుంటుంది, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు కావాల్సిన ఏర్పాట్లని ఎలా చేయాలి అనేది సంబంధిత అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా రిసెప్షన్ ను ఎలా ఏర్పాటు చేస్తే బాగుంటుంది అనేది అధికారులతో చర్చించారు. కాలేజ్ లోపల స్ట్రాంగ్ రూమ్ ని ఎలా ఉంచాలి అనేదానిపైన అధికారుల కు వివరించారు. ఈ ఏర్పాట్లను ఎలక్షన్ రోజు డిస్ట్రిబ్యూషన్ రోజు కౌంటింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకొని ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎడ్లపల్లికి కార్పొరేషన్ ఇవ్వాలి



**కారేపల్లి,మార్చి 20, ప్రజాజ్యోతి :**
పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులను కార్యకర్తలను గుర్తించి,వారికి సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు హర్షా నాయక్ అన్నారు.బుధవారం కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిపే ధ్యేయంగా నిరంతరం శ్రమించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ కి కార్పొరేషన్ చైర్మన్ పదవినిచ్చి గౌరవించాలన్నారు.జిల్లా యూత్ అధ్యక్షులుగా యువతను చైతన్య పరచడంలో, యువతే భావితరాలకు భవిష్యత్తు అనే రీతిలో యువతను ఆకట్టుకొని కాంగ్రెస్ గెలుపులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలనేరీతిలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని,ఇదే రీతిలో జిల్లా యూత్ అధ్యక్షులు సంతోష్ కు కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి,తుమ్మల నాగేశ్వరరావులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు బొల్ల రమేష్,ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సాయి కిరణ్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ రాజేష్,లావుడియా రాజ్ కుమార్,రఘు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాలలో మౌలిక వసతులు కల్పించడంలో అలసత్వం ప్రదర్శిం చొద్దు

### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 ప్రజాజ్యోతి**
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మద్దులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొన్నెకల్ కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, ఖమ్మం రూరల్ ఎంపిడివో ఎస్. కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

# అమరుడు స్ఫూర్తి ప్రదాత రానూ నాయక్



**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 20 ప్రజాజ్యోతి :**
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రానూ నాయక్ అమరుడు , భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని , భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన రాను నాయక్ స్ఫూర్తితో ... ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే ఘన నివాళి అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ . నజీమా , కో కన్వీనర్ జంగిపల్లి రవి , ఎల్ హెచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , సీనియర్ ఉద్యమకారులు బట్టు రాజేందర్ లు కొనియాడారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బానోతు బద్రునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు . బుధవారం ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో రాను నాయక్ వర్ధంతి పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి , ఘనంగా నివాళులర్పించారు . తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ పుట్టకముందే ఆ భావజాలం మేరకు విప్లవ వాదిగా మారిన లంబాడి గిరిజన బిడ్డ రానూ నాయక్ ... భూమికోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం కాలంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ... తన లంబాడి గిరిజన ప్రజలను ఏకం చేసి.. ఆనాటి దేశ్ ముఖ్ లు , రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు . రానూ నాయక్ యావత్ కుటుంబం ఈ ఉద్యమంలో పాలు పంచుకొని తమ జీవితాలను సార్ధకం చేసుకున్నారని పేర్కొన్నారు . నేటి అనేక సామాజిక రుగ్మతలకు , సమస్యలకు , ప్రజా వ్యతిరేక విధానాలకు , రానూ నాయక్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు . ఆనాటి దేశ్ ముఖ్ గుండాల చేతిలో హతమైన ఆయన ఎప్పటికీ అమరుడే అని తెలిపారు . తెలంగాణ ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో , ఆయన విగ్రహాలను ప్రతి తండాలలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న , రవికుమార్ , హరి , శ్రీను , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.